క్లుప్తంగా

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

కొడిమ్యాల: కొడిమ్యాలలో పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఇందూరు పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల పెద్దలు పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న హరిప్రసాద్

కోరుట్లటౌన్: అత్యవసరంగా ఓ మహిళకు రక్తదానం అవసరం కాగా విద్యుత్ సబ్ ఇంజినీర్ ఎక్కల్‌దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాధ అనే మహిళకు ఓ నెగిటివ్ రక్తం అత్యవసరమైంది. ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఉదయ్‌కుమార్ మన్నెగూడెం కరెంటు డిపార్ట్‌మెంట్ సబ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న హరిప్రసాద్ బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు.

నిరుపేదలకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సభ్యులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో లావణ్య భర్త లక్ష్మీనారాయణ మంచానికే పరిమితం కాగా, అదే గ్రామానికి చెందిన లహరి భర్త చంద్రశేఖర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలకు ఆదివారం రాయికల్‌లోని ఇనోవేటర్స్ సభ్యులు ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున రూ.20వేల నగదు అందజేశారు. సభ్యులు కాశిరెడ్డి మారుతిరెడ్డి, సంజీవరెడ్డి, అవినాష్, మహర్షి, నాగరాజు, రఘు, రూపేశ్ ఉన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో సంఘం నాయకులు

కోరుట్ల: పద్మశాలీ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఆ సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు మండలంలోని వెంకటాపూర్ వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం కోరుట్ల మండల పద్మశాలీ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా నాయకులు రుద్ర శ్రీనివాస్, సంకు సుధాకర్, ధనుంజయ, సిరిపురం గంగారాం, సురర్శన్, గణేశ్, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మెట్‌పల్లి: మండలంలోని సత్తెక్కపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆరేళ్ల లక్ష్మి, ఉపసర్పంచ్ లింగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేశ్‌లతో పాటు మురళీకృష్ణ, బద్దం మహిపాల్, నల్ల విఠల్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

మేడిపెల్లి: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి మునుగురి హన్మంతు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. గాద దేవదాసు, నర్సయ్య, బద్దం గంగారెడ్డి, తిరుపతి, మధు నర్సయ్య పాల్గొన్నారు.

ధాన్యం తూకం ప్రారంభించేదెన్నడు?

- ఈదురుగాలులు, వర్షాలతో ఆందోళనలో అన్నదాత
- రైస్‌మిల్లుల అలాట్‌మెంట్ కాకపోవడం కారణంగానే జాప్యం
- త్వరగా ప్రారంభించాలని వేడుకోలు



పెగడపల్లి కొనుగోలు కేంద్రాల్లో తూకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం

పెగడపల్లి: మండలంలో శుక్రవారం, శనివారం రాత్రి వీచిన గాలి దుమారం, వర్షం కురవడంతో పంటలకు నష్టం వాటిల్లింది. వెరసి ఇంకా మూడు, నాలుగు రోజుల పాటు వర్షాలు కురవొచ్చని వాతావరణశాఖ హెచ్చరికలతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. మండలంలో సుమారు 26వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఎక్కువశాతం మంది రైతులు వరిపంటనే సాగు చేశారు. యాసంగిలో సాగయిన వరి కోతకు సిద్ధంగా ఉంది.

రైస్‌మిల్లుల అలాట్‌మెంట్ కాకపోవడం కారణంగానే..

మండలవ్యాప్తంగా సుమారు 3.50లక్షల క్వింటాళ్ల ధాన్యం తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మండలంలోని 23 గ్రామాల్లో 28 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తూ సగానికి పైగా ప్రారంభించారు. అయితే కేంద్రాలు ప్రారంభించి రోజులు గడిస్తున్నా తూకం వేయడంలో జరుగుతున్న జాప్యంతో కేంద్రాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇంకా రైస్‌మిల్లుల అలాట్‌మెంట్ కాకపోవడం కారణంగానే తూకం చేయడంతో జాప్యం జరుగుతోందని సమాచారం. ఇప్పటికే 50శాతం మంది రైతులు వరి నూర్పిడి చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. వర్షం పడితే కోలుకోని విధంగా భారీ నష్టం వాటిల్లే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆందోళనలో రైతన్న..

ప్రస్తుతం వర్షం కురిస్తే అన్నదాతకు భారీ నష్టం వాటిల్లుతుంది. మండలంలో ఎస్సారెస్పీ నీటికి తోడు వ్యవసాయ బావుల నీటి ఆధారంగా అష్టకష్టాలు పడి పంట సాగు చేశారు. తీరా సమయానికి వాతావరణం అనుకూలించక దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదోనన్న బెంగ రైతులను వెంటాడుతోంది. ఖరీఫ్‌లో సాగైన వరిపైరుపై దోమపోటు సోకి దిగుబడి తగ్గి నష్టాలకు గురయ్యారు. యాసంగిలో సాగు చేసిన వరి పంటలపై ఒక్కో రైతు ఎకరాకు సుమారు రూ.8 నుంచి నుంచి రూ.10వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు చెప్పన్నారు. ప్రస్తుతం వరిపైర్లు కోత దశలో ఉన్నాయి. 15రోజులు వాతావరణం అనుకూలిస్తే కోతలు పూర్తయి పైకం చేతికందనుంది. త్వరగా ధాన్యం తూకం ప్రారంభించాలని అన్నదాతలు కోరుతున్నారు.

మబ్బులు భయపెడుతున్నాయి



నాకున్న మూడెకరాల్లో వరి సాగు చేశాను. పొలం కోసి వడ్లు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన. పొద్దంతా ఎండబోసి రాత్రి కుప్పబోస్తున్న. ఇంకా రెండు, మూడు రోజులు వానలు ఉన్నాయని చెప్పున్నారు. వడ్ల కుప్పల కాడనే కావలి ఉండాల్సి వస్తోంది. ధాన్యం తూకాలు చేయడం ప్రారంభించాలి.

– ఊట్కూరి నరేశ్, పెగడపల్లి

ప్రభుత్వమే బాధ్యత వహించాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కానీ తూకం చేయడంలో జాప్యం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రైతులకు అవసరమగు టార్పాలిన్లు అందుబాటులో లేవు. కిరాయి పరదాలు తెచ్చుకుంటున్నారు. నాలుగు రోజులుగా మబ్బులు పడి చిరుజల్లులు కురుస్తున్నాయి. ధాన్యం కాపాడుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అకాల వర్షాలు కురిసి కేంద్రాల్లో ధాన్యం తడిస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

– ఉప్పు రవి, పెగడపల్లి

చాలా కష్టాలు పడ్డాం



నేను 8 ఎకరాలు కౌలుకు తీసుకుని వరిసాగు చేసిన. కేంద్రానికి వడ్లు తెచ్చి వారమైంది. అయినా తూకం ఎప్పుడు చేస్తరో చెప్తలేరు. అన్ని కష్టాలను తట్టుకుని సాగుపూర్తి చేసుకున్నాం. వడ్లను కొనుగోలు కేంద్రానికి తెచ్చినం. ఆఖరికి వడ్లు అమ్ముకుందామంటే కూడా ఇబ్బందులు తప్పడం లేదు. వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ధాన్యం తూకం ప్రారంభించాలి.

– దప్పు లచ్చయ్య, నామాపూర్

ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది



దెబ్బతిన్న వరిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని హిమ్మత్‌రావుపేట, శనివారంపేట, తిర్మలాపూర్, కోనాపూర్ గ్రామాల్లో శనివారం కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరిపంటలను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆయా గ్రామాల్లోని 90శాతం మంది రైతులు పంట నష్టపోయినట్లు గుర్తించామని.. అధికారులతో సర్వే చేపించాక వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. పంటలు దెబ్బతిన్న విషయాన్ని సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్‌విండో చైర్మన్లు మెన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్‌రెడ్డి, పోలు రాజేందర్, సర్పంచ్‌లు బద్దం స్వామిరెడ్డి, ఎల్లవ్వ, పద్మ, ఎంపీటీసీలు డబ్బు జగన్మోహన్‌రెడ్డి, బాసనవేని మహేశ్, ఏవో పి.జ్యోతి, ఏఈవో గ్రీష్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశ్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు అంకం రాజేశం, నాయకులు లింగాగౌడ్, మల్లేశం, రాజేశం పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

మల్యాల: పిడుగుపడి మృతిచెందిన గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటకు చెందిన గీత కార్మికుడు ముత్యపు మల్లేశం భౌతిక కాయానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

బసవేశ్వర మహరాజ్ జయంతి



నివాళి అర్పిస్తున్న బోగ శ్రావణి



రాయికల్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

జగిత్యాల: బసవేశ్వర మహరాజ్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి బసవేశ్వరుడికి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె వెంట బీజేపీ నాయకులు రంగు గోపాల్, సిరకొండ రాజన్న, పత్తి రామేశ్వరి, పుష్ప, పూరెల్ల ప్రశాంత్, వీరశైవ నాయకులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: పట్టణంలో బసవేశ్వర జయంతి ఆదివారం వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్‌చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి, సంఘం నాయకులు మాధవ్, నరేశ్, విఠల్, నాగనాథ్, రచన, రాకేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత కొనియాడారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని బసవ కూడలిలో ఉన్న బసవేశ్వరుడి జయంతి సందర్భంగా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముదుగంటి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల: జగిత్యాలలోని పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని 28 మంది పేదలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. డాక్టర్ విజయ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు చారి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు టీవీ సూర్యం, సీఐ రాంచందర్‌రావు, నాయకులు సుధాకర్‌రావు, కూతురు రాజేశ్ తదితరులు ఉన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



మామిడికాయలను పరిశీలిస్తున్న సుజిత్‌రావు

ఇబ్రహీంపట్నం: మండలంలో ఈదురుగాలులు, అకాల వర్షంతో దెబ్బతిన్న మామిడితోటలను, నువ్వుల పంటలను ఆదివారం సాయంత్రం టీపీసీసీ డెలిగెట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్‌రావు పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నష్టపోయిన మామిడితోటల రైతులకు ఎకరానికి రూ.లక్ష, నువ్వు పంటకు ఎకరానికి రూ.25వేలు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు గడ్డం మహేశ్, ముక్కెర పెద్ద చిన్నయ్య, ల్యాడె సత్యనారాయణ, గజ్జ రంజిత్, రాములు, రాజరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొడిమ్యాల దీపక్‌రాజ్, బైండ్ల శ్రీకాంత్, నందం, వెంకటేశ్, రాజు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మేడిపెల్లి: అకాల వర్షాల ద్వారా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బీమారం మండలంలోని గోవిందారం, మొత్కురావుపేట్‌తో పాటు పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటను పరిశీలించారు. పిడుగు పాటుతో 20 గొర్రెలు చనిపోగా నష్టపోయిన రైతు దేవయ్యను పరామర్శించి, సంఘీబావం తెలిపారు. బొంగోని రాజగౌడ్, పల్లి

ప్రభుత్వం ఆదుకుంటుంది

మేడిపెల్లి: భీమారం మండలంలోని గోవిందారం, మొత్కురావుపేట్, పసునూరు, లింగంపేట్ గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆదివారం జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీపీ ఉమాదేవి, ఏఈవో సౌమ్య, సర్పంచ్ లచ్చ నాయక్, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మామిడి తోటలు పరిశీలన

కథలాపూర్: వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని దూలూర్, దుంపేట, కలిగోట గ్రామాల్లో వర్షంతో నష్టపోయిన వరి పంటలను, మామిడితోటలను పరిశీలించారు. నష్టపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా నివేదిక తయారు చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కోరుట్లరూరల్: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, పుటుకపు నర్సారెడ్డి, సాగర్, రాజం, భాగ్య పాల్గొన్నారు.

మల్యాల మండలంలో..

మల్యాల: మండలంలోని నూకపల్లి, పోతారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జెడ్పీటీసీ కొండపలకల రాంమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, చైర్మన్లు అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావుతో కలిసి ప్రారంభించారు. నూకపల్లి పీఏసీఎస్ పరిధిలోని గొల్లపల్లె, ఒబులాపూర్ గ్రామాల్లో, పోతారం పీఏసీఎస్ పరిధిలో పోతారం, రాజారం, రాంపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పొన్నం సరోజన–మల్లేశం, ఎడిపెల్లి సుగుణ, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, సుంకె లచ్చయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్: సారంగాపూర్ సింగిల్‌విండో పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. నాయికపుగూడెం, ధర్మనాయక్‌తండా, బట్టపల్లి, పోతారం, భీమరెడ్డిగూడెం, మ్యాదారం తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, విండో సీఈవో ఎండీ.ఇస్మాయిల్, విండో వైస్‌చైర్మన్ పల్లపు బాపురాజు, సర్పంచ్‌లు కొత్తూరి రాజేశ్వరి, గుర్రాల రాజేందర్‌రెడ్డి, అర్రె లక్ష్మి, ఢిల్లీ రామారావు, మైనేని బుచ్చిమల్లు, భూక్య సంతోష్, ఎంపీటీసీలు జోగినపల్లి సుధాకర్‌రావు, భూక్య లావణ్యారాథోడ్, మాజీ వైస్ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



జగిత్యాలలో దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ నాయకుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ పిలుపు మేరకు ఈటల దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో దహనం చేశారు. నాయకులు అజర్ బాయ్, నక్క జీవన్, కట్ట శివ, భూమారెడ్డి, బాపురెడ్డి, రియాజ్, కిషోర్, మల్యాల అనిల్, అర్బాట్, జితేందర్‌రెడ్డి, దాసరి సతీశ్, ఆసాది హరీశ్, బీరం రాజేశ్ పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

మల్లాపూర్: మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను వెలికితీసి ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్న కాంగ్రెస్‌పై, రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ నిరాధార ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతు శేఖర్, ప్రధాన కార్యదర్శులు సోమ నాగార్జున, సరికెల నరేశ్, సీనియర్ నాయకులు మరిపెల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నవీన్, మీనుగు నరేశ్, సైదు గంగాధర్, జాగర్ల మహేశ్, నానం రాకేశ్, కాసారపు రాజు, మదన్, శ్రీను, భూమేశ్, రాజేశ్, సత్యనారాయణ, శ్రీకాంత్, అరుణ్, అనిల్ పాల్గొన్నారు.

ధర్మపురిలో..

బుగ్గారం(ధర్మపురి): కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తక్షణమే క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రంలో ఎక్కడా తిరగనివ్వకుండా అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగం పిలుపు మేరకు ఆదివారం ధర్మపురిలోని నందిచౌరస్తాలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు అప్పం తిరుపతి, సాయికిరణ్, రాజ్‌కుమార్, రాజలింగయ్య, మహేశ్, రాజేందర్,

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

పెగడపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని అయితిపల్లిలో సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో శనివారం వర్షానికి తడిసిన ధాన్యాన్ని వారు ఆదివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యం తరలించి సుమారు 15రోజులు కావస్తున్నప్పటికీ తూకం చేయకపోవడంతో రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి కేంద్రాల్లో తూకాలు ప్రారంభించాలని వారు కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు సతీశ్,

క్రీడాదుస్తులు పంపిణీ



క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న వరుణ్‌కుమార్

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, అర్పపల్లిలోని వాలీబాల్ క్రీడాకారులకు బీజేపీ మండల అధ్యక్షుడు, జిల్లా దిశ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్‌కుమార్ ఆదివారం క్రీడాదుస్తులు అందజేశారు. బీజేపీ నాయకులు గంగరాజం, నరేశ్, అంజి, సంతోష్, ప్రవీణ్, రాజేశ్వర్‌రెడ్డి, వేణు పాల్గొన్నారు.

పొలస్తేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస గ్రామ శివారులోని శ్రీపొలస్తేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి శ్రీఉమా సహిత పొలస్తేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. చైర్మన్ కొండల్‌రావు, వైస్‌చైర్మన్ రాజయ్య పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా చైతన్యయాత్ర విజయవంతం చేయాలి

మెట్‌పల్లి: జిల్లాలో 16 నుంచి 27వరకు నిర్వహించే ప్రజా చైతన్యయాత్ర విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఉస్మాన్ కోరారు. పట్టణంలో ఆదివారం యాత్రకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు.

నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

పెగడపల్లి: మండలంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలో 24న సోమవారం ఉదయం 9 గంటలకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధం



ఆర్డీవోను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

మెట్‌పల్లి: ఆత్మీయ సమ్మేళనాలు మనుషుల మధ్య అనుబంధాలను పెంచడానికి దోహదపడుతాయని ఆర్డీవో వినోద్‌కుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. దీనికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతను చాటడమే కాకుండా అనుబంధాలను పెంచుతాయన్నారు. పలువురు మాట్లాడుతూ శ్రీవైష్ణవులు అన్నివిధాలుగా వెనకబడి ఉన్నారని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించి ఆదుకోవాలన్నారు. సంఘం అధ్యక్షుడు లింబగిరి స్వామి లక్ష్మణస్వామి, సుదర్శన్, శ్రీనివాస్, విష్ణువర్ధన్, రంజిత్ పాల్గొన్నారు.